3న వికాస కార్యాలయంలో ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కాకినాడ

వికాస కార్యాలయంలో ఈ నెల 3న మిరాకిల్ సాఫ్ట్వేర్ సిస్టమ్ కంపెనీలో జెఆర్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, యుఎస్ ఐటి రిక్రూటర్ ఉద్యోగానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కెఎల్.రావ్ ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగానికి ఏదైనా డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులైన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు విశాఖపట్నం, విజయనగరంలో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 3న శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9392284616, 7799376111 www.vikasajobs.comలో సంప్రదించాలన్నారు.

కరువు బారిన మెట్ట ప్రాంతాలు

- వెంటాడుతున్న వర్షాభావం
- సాగునీరు లేక ఎండుతున్న పంటలు
- ఆందోళనలో అన్నదాతలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా నియోజకవర్గం తుని మండలంలో 6,750 ఎకరాల్లో సాధారణ విస్తీర్ణం ఉండగా ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు వల్ల రైతులు కేవలం 3 వేల ఎకరాల్లో మాత్రమే వరి పంట సాగు చేశారు. ఇప్పుడు సాగునీరు లభ్యత సక్రమంగా లేకపోవడంతో వేసిన పంట కాస్తా ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని స్థానిక రైతులు లబోదిబోమంటున్నారు.

పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా తాళ్లూరు లిఫ్ట్ పరిధిలో జగ్గంపేట మండలంలోని సుమారు 30 వేల ఎకరాల్లో వరి పూర్తిగా ఎండిపోయిందని వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధిత రైతులు రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఇలా జిల్లాలో మెట్ట ప్రాంతంలో పలుచోట్ల పంటలు ఎండిపోయి నష్టం తప్పేలా లేదని అనేకమంది గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నా, సాగునీటి లభ్యత లేకున్నా కరువు మండలాలుగా ప్రకటించడం లేదు. మెట్ట మండలాల్లో పరిస్థితులు ప్రస్తుతం దారుణంగా మారాయి. వచ్చే రబీ సీజన్‌లో ఒక్క సెంటులో కూడా నాట్లు పడే అవకాశం లేదు.

జగ్గంపేట మండలం జె.కొత్తూరులో నెర్రలు తీసిన పంట పొలం

జిల్లాలో 21 మండలాల్లో ఈ ఏడాది 2.30 లక్షల ఎకరాల్లో వరి సాగయ్యింది. గతేడాది కంటే సుమారు 10 వేల ఎకరాల్లో తగ్గినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో రైతులకు భారీగా నష్టం వచ్చే అవకాశం కనిపిస్తుంది. ప్రధానంగా మెట్ట మండలాలైన తుని, కోటనందూరు, రౌతులపూడి, తొండంగి, జగ్గంపేట, శంఖవరం తదితర ప్రాంతాల్లో కరువు తాండవిస్తోంది. ఈ ఏడాది వర్షాలు కురవక, సాగునీటి లభ్యత లేని కారణంగా ఖరీఫ్ బాగా ఆలస్యంగా వేశారు. వేసిన పంటలకు నీరు పూర్తిగా అండడం లేదు. జలాశయాలు అందుబాటులో ఉన్నా అక్కరకు రాని దుస్థితి ఏర్పడింది. తుని సబ్ డివిజన్ పరిధిలోని తుని, తొండంగి, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లో అధికారిక లెక్కల ప్రకారం 39 వేల ఎకరాల్లో వరి సాధారణ విస్తీర్ణం కాగా ఈ ఏడాది ఆలస్యంగా 30 వేల ఎకరాల్లో సాగయ్యింది. తునిలో సగానికి పైగా ఏరియాలో నాట్లు పడలేదు. తొండంగి మండలంలో పిబిసి పంపా ద్వారా సాగునీరు అందుతున్నా మరో 10 రోజులు గడిస్తే పరిస్థితులు తీవ్రంగా మారే అవకాశం ఉంది. కోటనందూరు మండలంలో తాండవ నుంచి నీరు ప్రస్తుతం బాగానే వస్తుంది. మరో రెండు వారాలు గడిస్తే సాగునీటి లభ్యత బాగా తగ్గుతుంది. దీంతో పొట్ట దశలో ఉన్న పంట ఎండిపోయే పరిస్థితి కనిపిస్తుంది. రౌతులపూడి మండలంలో చాలావరకు తాండవ, ఏలేరు ద్వారా సాగునీరు అందుతుండగా రాబోయే రోజుల్లో లభ్యత తగ్గే అవకాశం ఉంది. శంఖవరం మండలం బాపనమ్మ చెరువు ద్వారా మరో 10 రోజులు మాత్రమే సాగునీరు అందుతుంది. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉన్న నేపథ్యంలో నీటి అవసరం చాలా ఉంది. కానీ తీవ్ర వర్షాభావం వల్ల నష్టం తప్పేలా లేదు. ఈ సబ్ డివిజన్లో 750 ఎకరాల్లో వరి ఎండుతున్నట్లుగా అధికారులు లెక్కలు చెబుతున్నా నష్టం ఇంకా ఎక్కువ ఉండొచ్చనే అంచనా ఉంది.800 ఎకరాలకు పైబడి విస్తీర్ణంలో పత్తి వేసిన రైతులు వర్షాలు లేక పూర్తిగా నష్టపోయారు.

నిండా ముంచిన 'తాళ్లూరు లిఫ్ట్'

పుష్కర ఎత్తిపోతల పథకం పరిధిలోని తాళ్లూరు లిఫ్ట్ ఆయకట్టు క్రింద జగ్గంపేట మండలం రాజుపూడి, మల్లిశాల, మన్యంవారి పాలెం తదితర గ్రామాల్లో సుమారు 30 వేల ఎకరాల్లో వరి ఎండిపోతుందని పశువులు వేయడానికి కూడా పనికిరాకుండా పోయిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇటీవల ఆందోళన నిర్వహించిన అన్నదాతలు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. నష్టపోయిన వారిని గుర్తించి ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు. ఒకపక్క వర్షాలు లేక మరోవైపు ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందని పరిస్థితుల్లో రైతులు సంక్షోభంలోకి కూరిపోయారు.

అధికారుల సన్నద్ధత ఏదీ.?

ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మెట్ట ప్రాంత మండలాల్లో కీలక దశలో ఉన్న పంటలను కాపాడేందుకు అత్యవసర కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తుని, ప్రత్తిపాడు, తొండంగి, జగ్గంపేట, కోటనందూరు మండలాల్లో కాలువల కింద, వర్షాధారంగాను రైతులు సాగు చేసిన పంటలు సాగు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న దృష్ట్యా రెవెన్యూ, వ్యవసాయ, సాగునీటి శాఖల అధికారులు ఈ మండలాల్లో పర్యటించి పరిస్థితులను చక్కదిద్దేందుకు అవసరమైన తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కానీ అటువంటి చర్యలు ఏమీ కనిపించడం లేదని పలువురు రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పుష్కర కాలువపై ఆక్రమణలను, అవరోధాలను తొలగించాలని ఆదేశించినా పరిస్థితుల్లో మార్పులు లేవు.

లోటు వర్షపాతం

ఏడాది జూన్ నెల నుంచి జిల్లాలో లోటు వర్షపాతం నమోదవుతుంది. జూన్ నెలలో 112.8 సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 60.1 మిల్లీ లీటర్లు మాత్రమే నమోదయ్యింది. జూలైలో బాగానే ఉన్నా ఆగస్టులో 61.1 లోటు వర్షపాతం, సెప్టెంబరులో 18.1 లోటు వర్షపాతం, అక్టోబరులో 88 లోటు వర్షపాతం నమోదైంది.

ఉన్నతాధికారులకు నివేదించాము

6 ఎకరాల్లో నష్టం వచ్చింది

6 ఎకరాలు కౌలుకి తీసుకొని సాగు చేసాను. తాళ్లూరు పురుషోత్తం పథకం ద్వారా నీరు వస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. వర్షాలు లేక సాగునీరు అందక పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం వచ్చింది. రూ.1.70 లక్షలు పెట్టుబడి పెట్టాను. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం ఇవ్వాలి.

- పిల్లా అన్నవరం, కౌలు రైతు, జ.కొత్తూరు, జగ్గంపేట మండలం.

కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

జిల్లాలో మెట్ట ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. సాగునీరు లేదు. వర్షపాతం నమోదు తక్కువగా ఉంది. కాస్తో, కూస్తో వేసిన పంటలు ఇప్పుడు ఎండిపోతున్నాయి. కావునా ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని కరువు ప్రాంతాలను ప్రకటించాలి.

- జి.అప్పారెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

నేరిబాబును పరామర్శిస్తున్న నాయకులు

దళితులపై దాడి దోషులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

తిరుమాలిలో దళితులపై దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న దొమ్మేటి నేరిబాబును సామాజిక న్యాయ సాధన సమితి జిల్లా కన్వీనర్ వి.మహిపాల్ వి.సోమశేఖర్, బి.ఆంజనేయులు, సిఐటియు రూరల్ మండల నాయకులు టి.రాజాతో కలిసి ఆయన పరామర్శించారు. అనంతరం ఏలేశ్వరం ఎస్‌ను ఫోన్‌లో దాడి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు పెట్టామని, డిఎస్‌పి విచారణ చేస్తారని ఎస్ఐ తెలిపారు. అగ్రకులస్తుడైన కోరుకొండ శివ మరికొంతమంది దళితపేటపై దాడి చేసి దొరికిన వారిని దొరికినట్టుగా విపరీతంగా కొట్టారని వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తిరుమాలి గ్రామాన్ని సందర్శించి బాధితులకు ధైర్యం చెప్పాలని సామాజిక న్యాయ సాధన సమితి నాయకులు తీర్మానించారు.

రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ : మంత్రి వనిత

ప్రజాశక్తి - కిర్లంపూడి, జగ్గంపేట రూరల్

రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ నడుస్తోందని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. బుధవారం కిర్లంపూడిలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం మంత్రి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీస్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు అనేక చర్యలు తీసుకున్నారన్నారు. నిన్నటి వరకూ కుట్రపూరితంగా చంద్రబాబును అరెస్ట్ చేశారని, ఈ రోజు న్యాయం గెలిచిందని అంటున్నారని, కేసులో గ్రావీటి ఉంది కాబట్టే ఇన్ని రోజులు చంద్రబాబు జైలులో ఉన్నారని చెప్పారు. ఆయన ఆరోగ్యం కోసం షరతులతో కూడిన బెయిల్‌పై మాత్రమే బయటకు వచ్చారని, ఆయనకు పూర్తి రిలీఫ్ ఇవ్వలేదనే విషయాన్ని టిడిపి నాయకులు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ వంగా గీత, జగ్గంపేట, రాజానగరం ఎంఎల్ఎలు జ్యోతుల చంటి బాబు, జక్కంపూడి రాజా, రుడా చైర్మన్ షర్మిల రెడ్డి, ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్ కుమార్, ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్, ఎఎస్‌పిలు జి.ప్రేమ్‌కాజల్, పి.శ్రీనివాస్, బి.సత్యనారాయణ, డిఎస్‌పి కె.లతాకుమారి, ఎంపిపి తోట రవి, సర్పంచ్ మహేంద్రాడ శ్రీలత, సొసైటీ చైర్మన్ చదలవాడ బాబీ, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వనిత, తదితరులు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి నిరసన

ప్రజాశక్తి-కాకినాడ, సామర్లకోట రూరల్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని వెంటనే ఆపాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక జ్యోతీరావు పూలే విగ్రహం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షురాలు జి బేబీరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజకుమార్ మాట్లాడారు. ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేసిన దాడిలో ఇప్పటివరకు ఏడువేల మంది ప్రజలు మరణించారని, వారిలో అత్యధికలు చిన్నపిల్లలు మహిళలే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం వల్ల నష్టమే తప్ప లాభం ఏమీ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాన్ని వీడి వెంటనే శాంతిని నెలకొల్పాలని 120 దేశాలు ఏకగ్రీవంగా ఐక్యరాజ్యసమితిలో ఆమోదించాయని ఈ ఆమోదాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలన్నారు. యుద్ధం కొనసాగించాలని అమెరికా కూటమి దేశాలు కోరుకుంటున్నాయని, యుద్ధం కొనసాగితే అమెరికా ఆయుధ వ్యాపారం బాగా లాభాలతో సాగుతుందని అందువల్లనే అమెరికా యుద్ధాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, పలు యూనియన్ల నాయకులు పి.సూర్యారావు, పి.రాజేంద్రప్రసాద్, సిహెచ్.వెంకట్రావు, డి.ప్రసాద్, వెంకన్న, స్వామి, అప్పారావు, విజయ్ కుమార్, తలుపులమ్మ, కుమారి, రమణమ్మ, జ్యోతి, వరలక్ష్మి, భారతి, జ్యోతి, నాగమణి, దేవి టి.రాణి, వి.చంద్రరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ సెంటర్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్ మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి నరవ సురేష్ కుమార్, విప్పర్తి కొండలరావు, కరణం గోవిందరాజు, కరణం శ్రీనివాసరావు, బాలం సత్తిబాబు, గోపాల్, కొన శివ, కరణం సత్యనారాయణ, సిహెచ్. మహేశ్వరరావు, బాలం హరిబాబు, మిల్కీ సడక్, కరణం రామకృష్ణ, తుంపాల శ్రీనివాస్, బాలాజీ పాల్గొన్నారు.

కాకినాడలో..

సామర్లకోటలో..

రన్‌లో పాల్గొన్న సిబ్బంది, విద్యార్థులు

ఆదిత్యలో ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య విద్యా ప్రాంగణంలోని ఇంజినీరింగ్ కళాశాల, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యతి ప్రతిజ్ఞ చేశారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవి శంకర్, ఎన్ఎస్ఎస్ పిఒలు బి.రాంబాబు, ఐ.వి.వీరాంజనేయులు, కె.శృతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే మానవహారం, 3కె రన్, నిర్వహించారు.

వలీబాబు జయంతిలో లయన్స్ సేవలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

లయన్స్ క్లబ్ సభ్యుడు వలీబాబు జయంతి సందర్భంగా క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఇద్దరు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఒక హార్ట్ పేషంట్‌కు రూ.లక్షా 20 వేల నగదు అందజేశారు. ముగ్గురు డయాలసిస్ పేషంట్లకు ఒక్కొక్కరికీ రూ.3 వేల నగదు అందజేశారు. కేన్సర్ పేషెంట్‌కు రూ.3 వేలు అందజేశారు. 100 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తాళ్ళరేవు సిహెచ్‌సి, ఉమా మనో వికాస కేంద్రంలో రొట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లిబాబు కుటుంబ సభ్యులు, బాదం బాలకృష్ణ, వేలూరి సూర్యనారాయణ, రామరాజు, చోడే శ్రీనివాసరావు, వినోద్, బిళ్ళకుర్తి శ్రీనివాస రెడ్డి, దత్తు, పెద్దిరెడ్డి ఉమామహేశ్వర రావు, లక్ష్మీపతి రావు, భగవాన్, రాజు, వలీబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ వరుపుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి -రౌతులపూడి

ప్రత్తిపాడు మాజీ ఎంఎల్ఎ వరుపుల సుబ్బారావు లచ్చిరెడ్డిపాలెంలో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఎ పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్‌కు మద్దతు ఇచ్చి గెలిపిస్తే గౌరవం కూడా ఇవ్వడం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి, వాసిరెడ్డి జమీలు పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

శ్రీను కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- రౌతులపూడి

రౌతులపూడి గ్రామానికి చెందిన పంపన బోయిన శ్రీను కుటుంబ సభ్యురాలు అచ్చియ్యమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించారు. దీంతో శ్రీను కుటుబాన్నిఇ బిసివై పార్టీ నాయకులు గొంప శివకుమార్ యాదవ్ బుధవారం పరామర్శించారు. ఆమె మృతికి కారణాలను శ్రీనును అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవాలు

ప్రజాశక్తి-కాకినాడ, పెద్దాపురం, సామర్లకోట రూరల్

తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేసిన మహనీయుల ఆశయాల బాటలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పిలుపు ఇచ్చారు. బుధవారం స్థానిక రామారావుపేట, సిబియం స్కూల్ సెంటర్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రాష్ట్రావతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.ఇలక్కియ, ఎఎస్‌పి పి.శ్రీనివాస్, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ నగర మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, పలువురు అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల్లో తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఇలక్కియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ దళం గార్డ్ ఆఫ్ ఆనర్‌తో పతాక వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘనమైన చరిత్ర, సాహితీ సాంప్రదాయాలు కలిగిన తెలుగు ప్రజలు తమ విశిష్టతలను కాపాడుకుంటూ, ఆత్మగౌరవంతో ఐక్యంగా ముందుకు సాగాలనే ఆశయంతో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారని, మహనీయడు, అమర జీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు చేసిన ఆమరణ నిరాహార దీక్ష, ప్రాణ త్యాగం ఫలంగా ఆంధ్ర రాష్ట్రం అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డిఒ ఈట్ల కిషోర్, డిఎస్‌పి కె.మురళీకృష్ణారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జేడి డివి.రమణమూర్తి, ఎంహెచ్ఒ డాక్టర్ కె.పద్వీచరణ్, అర్బన్ తహధీల్దార్ పివి.సీతాపతిరావు, కాకినాడ ఎఎంసి చైర్‌పర్సన్ పి.వెంకటలక్ష్మి, సెట్రాజ్ మేనేజర్ కె.కాశీవిశ్వేశ్వరరావు, గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పెద్ది రత్నాజీ, పలువురు ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. పెద్దాపురం సినిమా సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాండవగిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, నీలం శ్రీను, కరణం అప్పారావు, వడ్డి సత్యనారాయణ, యాసలపు మహేష్, చందు, బాషా పాల్గొన్నారు. ఆర్‌డిఒ, ఎంపిడిఒ మున్సిపల్ కార్యాలయాల్లో పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామర్లకోటలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, ఎంపిడిఒ డి.శ్రీలలిత, టిడిపి నాయకుడు అడబాల కుమారస్వామి తదితరులు నివాళి అర్పించారు. మున్సిపల్ కమిషనర్ జె.రామారావు పాల్గొన్నారు.

కాకినాడలో పతాక వందనం చేస్తున్న జాయింట్ కలెక్టర్

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

పెద్దాపురం : హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలూ అమలు చేయాలని జట్లు కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. బుధవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు పార్క్‌లోని ఎఐటియుసి కార్యాలయంలో నిర్వహించిన జట్లు వర్కర్స్ సమావేశంలో పలువురు మాట్లాడారు. జి.బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తోకల ప్రసాద్ మాట్లాడారు. గొర్ల పరదేశి రావు, యాకా ప్రసాద్, బుట్టా త్రిమూర్తులు, రామకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను తనిఖీ చేస్తున్న కమిషనర్

శానిటరీ సెక్రటరీ సస్పెన్షన్, ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు బుధవారం నగరంలో పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. 12 సర్కిల్ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో పర్యటించిన ఆయన సిబ్బంది పని తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాలలో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోవడాన్ని గుర్తించారు. మరికొన్నిచోట్ల డ్రైనేజీలో చెత్తను తీయకపోవడాన్ని కూడా గమనించారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని 41 బి సచివాలయ శానిటరీ సెక్రటరీ కిరణ్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. 12 సర్కిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవివర్మకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఎంహెచ్‌ఒను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య విభాగం పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజలు కూడా పారిశుధ్య విభాగానికి సహకరించాలని, చెత్తను రోడ్ల పైన డ్రైనేజీలలో వేయొద్దని కోరారు.

ఆధునిక కవితా దిక్సూచి దేవులపల్లి కృష్ణశాస్త్రి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఆధునిక కవిత్వానికి ఆంధ్రాషెల్లీ దేవులపల్లి కృష్ణశాస్త్రి దిక్సూచి వంటి వారని ఆదిత్యా విద్యా సంస్థల చైర్మన్ నల్లిమిల్లి శేషారెడ్డి, లక్ష్మీరాజ్యం దంపతులు పేర్కొన్నారు. మండలంలోని చంద్రంపాలెంలో భావ కవితా చక్రవర్తి దేవులపల్లి కృష్ణశాస్త్రి 126వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి శీలామంతుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి దంపతులు కృష్ణశాస్త్రి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జాతిని తన అద్వితీయమైన కవితా ధారతో కృష్ణశాస్త్రి ఓలలాడించారని, ఆయన రాసిన సినిమా పాటలు నిత్య నూతనమని అన్నారు. కవి, చారిత్రక పరిశోధకులు ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవిత్వం, సినీ సాహిత్యం కృష్ణశాస్త్రి చూపిన బాటలోనే నడిచాయని, ఆయన కేవలం కవిగానే కాకు సంఘ సంస్కర్తగా శ్రమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రంపాలెం సర్పంచ్ చీమల భవాని, కో ఆప్షన్ సభ్యుడు మండపాక సురేష్, ట్రస్ట్ గౌరవ సలహాదారుడు డేగల బూరిబాబు, ఫౌండర్ కార్యదర్శి శీలామంతుల శ్రీనివాసరావు, సభ్యులు కసిరెడ్డి శంకరయ్య, శెట్టి వీరబాబు, రామిశెట్టి సూరిబాబు, ఊట శివరాజు, హెచ్ఎంలు భాస్కరరావు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పిఎస్‌కె నాగేశ్వరరావు, సూర్యనాయణ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆదిత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ జరిగింది.



దేవులపల్లికి నివాళులర్పిస్తున్న శేషారెడ్డి

కార్టూ'నిజం'

ప్రజారక్షణ భేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రంగంపేట

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి పోస్టర్‌ను బుధవారం రంగంపేటలో ఆవిష్కరించారు. సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం జయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజులోవ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి స్కీమ్ వర్కర్లు, సంఘటితంగ కార్మికులకు, ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కరించమంటే జగన్మోహన్ రెడ్డి మీన మేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. అంగన్‌వాడీ, ఆశా, మిడ్ డే మీల్స్, యానిమేటర్లు అంటే స్కీం వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వకుండా, ఇఎస్ఐ, పిఎఫ్ గ్రాడ్యుటి వంటివి, అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కార్మికులు ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన ప్రజా రక్షణ బేరి సభ రాజమండ్రిలో నవంబర్ 6న జరుగుతుందని ఈ సభను కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కొండ వెంకటలక్ష్మి, లీల, ఎం.లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కొబ్బరి చెట్టు కూలి రైతు మృతి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలం కేదారిలంకలోని ఉద్యాన తోటలో బీరకాయలు కోస్తుండగా రైతు యర్రంశెట్టి కృష్ణ (50)పై కొబ్బరిచెట్టు కూలి మృతిచెందాడు. అంగర ఎస్ఐ జి.చంటి తెలిపిన వివరాలు ఇవి.. ఎండిన కొబ్బరిచెట్టు కూలి యర్రంశెట్టి కృష్ణ ఛాతిపై పడిందని, దీంతో బంధువులు అతనిని కొత్తపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారన్నారు.అయితే అప్పటికే అతను మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

సారాతో మహిళను అరెస్టు చేసిన ఎస్ఇబి అధికారులు

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

నాటు సారాను విక్రయిస్తున్న ఓ మహిళను ఎస్ఇబి అధికారులు అరెస్టు చేశారు. ఎస్ఇబి ఎస్ఐ పి.సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుడ్డిగూడెం గ్రామంలో నాటు సారాను విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో గెడ్డం వెంకాయమ్మ గృహాన్ని తనిఖీ చేయగా రెండు లీటర్ల నాటు సారా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది బి.వెంకన్న, మధ్యవర్తులు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్త కు రిమాండ్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

భార్య ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన భర్తకు కొత్తపేట కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన సుంకర నాగ వెంకటలక్ష్మి భర్త రమేష్ పెట్టే బాధలు భరించలేక గత నెల 30వ తేదీ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె ఆత్మహత్యకు కారణమైన భర్త మంతెన రమేష్ ను బుధవారం రావులపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రజిని కుమార్ అరెస్టు చేశారు. రమేష్‌ను కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన మహిళ(37) అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం గత నెల 17వ తేదీన ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్లిన భార్య సాయంత్రం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇంటి వద్ద పరిసర ప్రాంతాలు గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. ఆమె భర్త రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో యువకుని గాయాలు

ప్రజాశక్తి-గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లి జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక వివరాల మేరకు ధాన్యం లోడుతో లారీ రోడ్డుపైకి వస్తుండగా విశాఖపట్నం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్ళు మోటార్ సైకిల్ లిస్టు ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు హైవే సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి క్షతగాత్రుడిని పోలీసులు రోడ్డు సేఫ్టీ వాహనంపై డ్రైవర్ స్వామి చొరవ చూపి ఆసుపత్రికి తరలించారు. అతని వద్ద ఏ విధమైన సమాచారం లేకపోవడంతో వివరాలు తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు

విజేతలైన విద్యార్థులు

మార్షల్ ఆర్ట్స్ ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి

ప్రజాశక్తి -కొత్తపేట

మార్షల్ ఆర్ట్స్ మనిషికి ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. కాకినాడ లో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా భాష్యం స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. వీరిని బుధవారం శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ బి.లోకేశ్వరరావు అభినందించారు.ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి విద్య, క్రీడలు క్రమశిక్షణతో పాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని అన్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే కృషి చేయాలని పవర్ గ్రిడ్ సంస్థ డిజిఎం సత్య వర్ధన్ పిలుపునిచ్చారు. సూరంపాలెం పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో అవినీతి అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు 'అవినీతి వద్దు దేశానికి కట్టుబడి ఉండండి' అనే అంశంపై వకత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిడిపి చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే ఎలా ఫిర్యాదు చేయాలో అవగాహన కల్పించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. అవినీతి రహిత సమాజంగా తీర్చిదిద్ది దేశ అభివద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్, పవన్, ఎహెచ్‌వి.కుమార్, జె.కోటేశ్వరరావు, ఎఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం

ప్రజాశక్తి-గండేపల్లి

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పోరాటంతోనే కార్మికుల హక్కుల సాధన సాధ్యమని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడారు. నిర్మాణ కార్మికులకు రాష్ట్రం ప్రభుత్వం ఎంతో అన్యాయం చేసిందన్నారు. వారికి రావాల్సిన నిధులు పక్కదారి పట్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఇ.చంద్రావతి, ఎంపిటిసి మద్దిపట్ల రామకృష్ణ, వై.శ్రీనివాసరెడ్డి, మహేష్, ధర్మరాజు, పి.చిన్నారావు, అప్పారావు, కె.లక్ష్మణ్, జయరాజ్, ప్రసాద్, రాజేశ్వరి, లలిత, మురారి, సూర్యనారాయణ, శ్రీను ఉన్నారు.

కొంగోడులో టిడిపి, జనసేన ప్రచారం

ప్రజాశక్తి -కరప

కొంగోడులో గ్రామంలో బుధవారం మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, జనసేన పిఎసి సభ్యుడు పంతం నానాజీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆట్ల గోవిందు, కోటగిరి మహేంద్ర బాబు, గండి వెంకటేశ్వరరావు, పులపకూర శుభ మహేష్, పంపన కన్నారావు, గుళ్ళపల్లి శ్రీనివాసరావు, ప్రకాష్ గౌడ్, బొజ్జ భవాని, జనసేన నాయకులు బండారు మురళి, నక్క గోవిందు, వీరబాబు వీరభద్రరావు, ముత్యాలరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలల సైన్స్ కాంగ్రెస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

కాకినాడలో ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించే జిల్లా స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోస్టర్‌ను బుధవారం ఆర్‌జెడి 2023 నందు నిర్వహించడం జరుగుతుందని జి.నాగమణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రాజెక్టులు జిల్లా స్థాయి ప్రాజెక్టుల కాంపిటీషన్‌లో పాల్గొనాలని తెలిపారు. అసిస్టెంట్ డైరక్టర్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంచడానికి, పర్యావరణంపై స్పృహను పెంచడానికి బాలల సైన్స్ కాంగ్రెస్ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డిఐ విపిజి.వాణి కుమారి, జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస వినీల్, జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, పివివి.సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తుప్పలు పెరిగి బెర్మలు దిగిపోయిన సత్య శ్రీ రోడ్డు

ప్రమాదాలకు నిలయంగా సత్యశ్రీ రోడ్డు

ప్రజాశక్తి-మండపేట

మండపేట బైపాస్ రోడ్డు, మెయిన్ రోడ్డులను కలిపే సత్యశ్రీ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు కిలోమీటర్ మేర ఉన్న ఈ రోడ్డులో కోళ్ల ఫారం సమీపంలోని మలుపులో రోడ్డుకి ఒకవైపు తుప్పలు పెరిగిపోవడం, బెర్మలు దిగిపోయిన నేపథ్యంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ద్విచక్ర వాహనాలు చెబుతున్నారు. ప్రధానంగా బైపాస్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలు సత్యశ్రీ రోడ్డు మీదుగా రాజారత్న జంక్షన్ కు చేరుకుని అక్కడ నుంచి ఇందిరా గాంధీ బైపాస్ రోడ్డు మీదుగా పట్టణంలోకి మారేడుబాక, కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాలకు వెళుతుంటాయి. అంతేకాకుండా బైపాస్ రోడ్డు జంక్షన్ అవతల ఉన్న రెండు సంగం కాలనీల ప్రజలు పట్టణంలోకి చేరుకునేందుకు సత్య శ్రీ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వాహనాలు ఎదురెదురుగా వచ్చే సమయంలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుందని పలువురు వాహనదారులు అంటున్నారు. అనేకమంది ద్విచక్ర వాహనదారులు రోడ్డుకు ఒకవైపు పెరిగిన తుప్పలతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం బెరములు దిగిపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు చెబుతున్నారు.

కొద్ది రోజుల క్రితం ఈ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మతి చెందిన సంఘటన విదితమే. అంతేకాకుండా రాజరత్న జంక్షన్లో ఆక్రమణలతో జంక్షన్ ఇరుకుగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చంటి మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

చంటి చిత్రపటం వద్దనివాళులర్పిస్తున్న దృశ్యం

వైసిపి సీనియర్ నాయకుడు బళ్ల చంటి మృతి పార్టీకి తీరని లోటని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. కిత్తన చెరువుకు చెందిన చంటి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఆ కుటుంబాన్ని బుధవారం మంత్రి విశ్వరూప్ పరామర్శించారు.చంటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, చంటి భార్య గంగాభవాని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను, నాయకులు సరెళ్ళ రామకష్ణ, మోటూరి సత్యం కాపు, పుత్రేవు చందు,పొలమూరి ప్రవీణ్, పినిపే జయరాజు, ఊటాల రామాంజనేయులు,పెయ్యల రమణ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి మారు పేరు టిడిపి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అభివద్ధికి మారుపేరు టిడిపి అని, అభివద్ధి జరగాలంటే చంద్రబాబు సిఎం కావాలని మాజీ ఎంఎల్ఎ, అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు విమర్శించారు. ఎన్.కొత్తపల్లిలో బుధవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ఆనందరావు ప్రారంభించారు.ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టనున్న పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆరిగెల నానాజీ, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు ఈదరపల్లి శ్రీను రాజు, కుచర్లపాటి పెద్దిరాజు, లంకే భీమరాజు, మల్లాడి వెంకటరమణ, కొంకి రాజారావు, రవణం మధు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి-మండపేట

సిబ్బందితో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు సచివాల యాల ద్వారానే జరగాలని దళారీ వ్యవస్థకు చోటు లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ అన్నారు. బుధవారం రాయవరం మండలంలోని సోమేశ్వరం గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేయబడిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నేరుగా రైతులు నుంచి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి వారి ఖాతాలకే నగదును జమ చేస్తోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించ డమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయి వసతులతో ఉన్నది లేనిది ఆమె సందర్భంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివ రాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి అన్ని వసతులతో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాల న్నారు. టెక్నికల్ అసిస్టెంట్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మండలంలో ఉండి అందరికీ కూడా ఒకసారి ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లా వ్యాప్తంగా 3.80 లక్షల మెట్రిక్. టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నదని ధాన్యం సేకరణ కోసం అవసరాల మేరకు గోనె సంచులు రైస్ మిల్లుల ద్వారా సమకూర్చాలని ఆదేశించారు. తూకంలో తేడా రాకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు విషయంలో సచివాల యాలకు అవసరమైన సామగ్రిని అందించామన్నారు. సిబ్బందికి ధాన్యం తేమ శాతం ఎలా సేకరించాలి తూకంలో వ్యత్యాసాలు తేడాలు రాకుండా అన్ని పారామీటర్లతో శిక్షణలో స్పష్టంగా అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి కొప్పిశెట్టి ప్రభాకర్, తహశీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపిడిఒ నరేంద్ర కుమార్ రెడ్డి గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు తరలి రావాలని పిలుపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎబిసిడి వర్గీకరణ ధ్యేయంగా నవంబర్ 11న హైదరాబాదులో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభకు గ్రామాల నుంచి లక్షలాదిగా మాదిగలు తరలిరావాలని ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నంగవరంలో బుధవారం ఎమ్ఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు పలివెల రాంబాబు, లంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ మూర్తికి సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా, చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల 'వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా' రాష్ట్ర అధ్యక్షులు పదవి స్వీకరించిన దేవాదుల సూర్యనారాయణ మూర్తిని సంఘ సభ్యులు బుధవారం సత్కరించారు. సభ్యులు మాట్లాడుతూ సూర్యనారాయణ మూర్తి ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలన్నారు. అనంతరం సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల, చేతి వృత్తిదారుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకర్, మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ కరీముల్లా బాబా, దంగేటి రామకృష్ణ, పాలెళ్ళ లక్ష్మణరావు, ఇసుక పట్ల బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

పాత కోరంగిలో భవిష్యత్తుకు గ్యారంటీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పాత కోరంగిలో బుధవార బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ 8 పరిధిలోని బూత్‌లో ఇంటి ఇంటికీ వెళ్లి 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల సుబ్బరాజు, టేకుమూడి లక్ష్మణరావు, వెంటపల్లి చంద్రమౌళి, ధూళిపూడి వెంకటరమణ, పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, జవ్వాది సత్యవేణి, వెంటపల్లి ఉమామహేశ్వరి, కోడూరి ఆదినారాయణ, పిల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో ఇటీవల కాలంలో దోమలు విపరీతంగా పెరిగిపోయినందున వాటి నిర్మూలనకు చర్యలు ప్రారంభించామని మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఈ చర్యలు చేపట్టామన్నారు. దోమల నిర్మూలనకు సంబంధించిన మందులతో ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నిర్మూలన చేపట్టామన్నారు. మున్సిపల్ పారిశుధ్య విభాగం సిబ్బంది ప్రతిరోజు రెండు వార్డుల పరిధిలో ఫాగింగ్ మిషన్ ద్వారా అన్ని వీధులు తిరుగుతూ దోమల నిర్మూలన నిర్వహిస్తారన్నారు. ఈ విషయంలో పట్టణ ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలన్నారు.

ప్రగతి పథంలో జెఎన్‌టియుకె : విసి

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె ప్రగతి పథంలో పయనిస్తోందని విసి జివిఆర్.ప్రసాదరాజు అన్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించి రెండేళు పూర్తయిన నేపథ్యంలో బుధవారం యూనివర్శిటీ ఉన్నతాధికారులు, టీచింగ్, నాన్ టీచింగ్, ఔర్సింగ్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విసి కాన్ఫరెన్స్ హాల్లో కేక్ కట్ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. యూనివర్శిటీలో రానున్న సంవత్సర కాలంలో చేయనున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. రిజిస్ట్రార్ ఎల్.సుమలత అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రెక్టార్ కెవి.రమణ, ఒఎస్ డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు, అకడమిక్ అడ్వయిజర్లు, స్పెషల్ ఆఫీసర్లు, యుసిఇకె, యుసిఇఎన్ ప్రిన్సిపల్స్, పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఘనంగా పుదుచ్చేరి విమోచన దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో బుధవారం పుదుచ్చేరి విమోచన దినోత్సవం (లిబరేషన్ డే) ఘనంగా నిర్వహించారు.జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో ప్రాంతీయ పరిపాలనాదికారి మునిస్వామి అధ్యక్షతన జరిగిన వేడుకలకు పుదుచ్చేరి ప్రజా పనుల శాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా,ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శాంతి కపోతాలను,మువ్వన్నెల బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు.అనంతరం పుదుచ్చేరి పోలీసు,ఐఆర్ బి,హెూంగార్డ్,విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఎప్పి రఘునాయుగం పాల్గొన్నారు.

పాన్ షాప్ యజమానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యానాం

యానంలోని పాన్ షాప్ యజమానికి యానం వర్తక సంఘం, లిక్కర్ అసోసియేషన్ 54,000 ఆర్థిక సాయం అందించారు. నవంబర్ 18వ తేదీన పాత బస్టాండ్ లోని పాన్ షాప్ యజమాని కాకి నాగేశ్వరరావు ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇల్లు,ఇంట్లో ఉన్న వస్తువులు కాలి బూడిద అయ్యాయి. తోటి వ్యాపారస్తుని ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో వెంటనే స్పందించిన యానం వర్తక సంఘం ప్రెసిడెంట్ మాజేటి సత్యభాస్కర్, నల్లా వెంకన్న ఆర్థిక సహాయాన్ని కాకి నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపగంటి గోపాలకష్ణ, గాజుల బాబి, అద్దేపల్లి కష్ణ, కాపగంటి జయ బాబు, తాజుద్దీన్ ,బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మత్స్యకారుల ఖాతాలో నగదు జమ

ప్రజాశక్తి - యానాం

యానాంలోని మత్స్యకారులకు త్వరలోనే వేట నిషేధ నష్టపరిహారం ఖాతాలో డబ్బులు జమవుతాయని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. పుదుచ్చేరి విమోచన దినోత్సవం సందర్భంగా యానం విచ్చేసిన ప్రజా పనుల శాఖ మంత్రి లక్ష్మీనారాయణ దగ్గరకు యానంలోని మత్స్యకార గ్రామాల పెద్దలను స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తీసుకుని వెళ్లారు. మత్స్యకారులకు ఓ ఎన్ జి సి నష్టపరిహారం త్వరగా రాక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే గొల్లపల్లి సమస్యను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈనెల ఆఖరుకు గాని డిసెంబర్ మొదటి వారంలో గాని నష్టపరిహార డబ్బులు ఖాతాలో జమవుతాయని తెలిపారు.

పత్రికా ప్రకటన

నా క్లయింటు డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, కందికుప్ప పంచాయతి, కందికుప్ప గ్రామ కాపురస్తులు నేల చిరంజీవి గారి కుమార్డు శ్రీ నేల కిశోర్‌కుమార్ గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియచేయునది ఏమనగా,

నా క్లయింట్ తండ్రి గారైన నేల చిరంజీవి గారు 1991వ సం॥రంలో (ఉమ్మడి) తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ తాలూకా కాకినాడ సబ్ రిజిస్ట్రీలో చేరిన సూర్యపేట గ్రామం తాలూకు నివేశన స్థలము పట్టా నెంబరు 424, రి.స. నెం. 256/2 లో ప్లాట్ నెం.8కు గల చ॥గ॥ 397.22 లేక 332.12 చ॥మీ॥ స్థలము కాకినాడకు చెందిన (లేటు) ముమ్మిడి వీర రాఘవులు గారి కుమారులు వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి మరి కొందరి ద్వారా క్రయము పొందియున్నారు. సదరు దస్తావేజు నెం. 4892 ఒరిజినల్ దస్తావేజులు ది. 25-10-2023 తేదీన నా క్లయింట్ కందికుప్ప నుండి కాట్రేనికోన గ్రామం వెళ్లుచుండగా సదరు దస్తావేజులు దారిలో జారిపోయి కనిపించకుండా పోయినందున ఎంత వెతికినా దొరకనందున, యావన్మందికి తెలియచేయునది ఏమనగా, సదరు పైన ఉదహరించిన ఆస్తిపై నా క్లయింట్ జరపబోవు క్రయ విక్రయములకు ఎవరికయిన ఎటువంటి అభ్యంతరములు ఉన్నా ఈ ప్రకటన తేదీ నుండి ఒక వారం రోజులలోపు నాకు తమ అభ్యంతరములు తెలియచేయవలెను. లేనియెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి సదరు ఆస్తిపై తదుపరి వ్యవహారములు జరిపించబడును.

బీర వెంకట ప్రసాద్‌బాబు, అడ్వకేట్
కాట్రేనికోన, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9849422303

IN THE COURT OF THE 1st ADDITIONAL SENIOR CIVIL JUDGE :: KAKINADA
I.P.No. 38/2023

Between:
Rella Nagamani, W/o Ramana, Aged 49 years, Calling Nil, Near Saradamma Temple, Meharnagar, G.P.T. Road,, Kakinada, Kakinada District. ...*Petitioner*

AND

Bhagavathula Gopala Krishna Murthy and 21 Others ....*Respondents*

RESPONDENTS:
1) Bhagavathula Gopala Krishna Murthy, S/o. Sreerammurthy, Aged 70 Years, Retired Employee, D.No.2-54-6, Ramayya Kunju, 100 Buildings, Kakinada, Kakinada District.
2) Gidiyala Ramakrishna, S/o. Apparao, Aged 50 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
3) Gidiyala Suribabu, S/o. Apparao, Aged 55 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
4) Sunkara Devi, W/o. Satyanarayana, Aged 38 Years, House Wife, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
5) Sunkara Ravi, S/o. Butchiraju, Aged 39 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
6) Sunkara Raja, S/o. Venkataramana, Aged 32 Years, Cultivation, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
7) Sunkara Rambabu, S/o. Ramulu, Aged 55 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
8) Thota Subbarao, S/o. Venkatarao, Aged 50 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
9) Thota Subbarao, S/o. Abbulu, Aged 34 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
10) Yarra Satyanarayana, S/o. Bhadra Rao, Aged 58 Years, Tailoring, Sai Centre, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
11) Munasa Durga Prasad, S/o. Arjunudu, Aged 35 Years, Cultivation, Somarajupeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
12) Sappati Delhi Maheswari, W/o. Suribabu, Aged 50 Years, House Wife, Near Ganga Ganapathi Temple, Kothapeta, Peddapuram, Kakinada District.
13) Asapu Hemalatha, W/o. Siva, Aged 35 Years, Business, Asapu Cloth Showroom, Sivalayam Street, Peddapuram, Kakinada District.
14) Mavuri Nagadevi, W/o. Mahesh, Aged 34 Years, Tailoring, Mahesh Tailors, Near Anjaneyaswamy Temple, Main Road, Peddapuram, Kakinada District.
15) Kotla Satyapriya, W/o. Ashokkumar, Aged 30 Years, House Wife, Pennada Agraharam, Palakoderu Mandalam, West Godavari District.
16) Samanthula Bhulakshmi, W/o. Not known, Aged 36 Years, House Wife, Near Gangammathalli Temple, Jaggampeta, Kakinada District.
17) Goli Durga, W/o. Ratna Raju, Aged 32 Years, House Wife, Near Gangammathalli Temple, Jaggampeta, Kakinada District.
18) Kattirisetti Mani, W/o. Suribabu, Aged 42 Years, House Wife, Chaitanyanagar, Quarryepeta, Yeleswaram, Yeleswaram Mandalam, Kakinada District.
19) Motepalli Ramu, W/o. Sathibabu, Aged 38 Years, House Wife, Near Z.P.High School, Lingamparthi, Yeleswaram Mandalam, Kakinada District.
20) Vasamsetti Ramakrishna, S/o. Pothuraju, Aged 72 Years, Retired Employee, D.No.65-16-22, Gowrisankar Street, Dwarakanagar, Kakinada, Kakinada District.
21) Alugolu Durga Jagadeeswari, W/o. Not known, Aged 53 Years, House Wife, C/o. Gidiyala Bhavani, Private Employment, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
22) Chodavarapu Anilkumar, S/o. Srinivasarao @ Srinivas, Aged 32 Years, Private Employment, Besides Dr. Sesighiri Rao Nuero Hospital, 3 Lights Junction, Ramaraopeta, Kakinada, Kakinada District.

పై నెంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ అయిన మీకు తెలియజేయునది ఏమనగా పిటిషనర్ సదరు పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటిషన్ ను చూపించి రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై కోర్టువారి ఎదుట ది.15-11-2023 తేదీన ఉదయం 10:30 నిలకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములను తెలియపరచుకోవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం, వి.వి.ఎస్.ఎల్.కిరణ్, ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, ప్లాట్ నెం.బి4, దేవి నివాస్, భానుగుడి సెంటర్, కాకినాడ. సెల్: 98497 15132

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం
A.S. No. 30/2018

Between:
అల్లూరు రామభద్రరాజు -పిటీషనర్/అప్పీలెంట్
AND
అల్లూరు సుబ్బరాజు and Others -రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్

పేపరు ప్రకటన

R-16: అల్లూరు నారాయణమ్మ, W/o. late రఘునాధరాజు, Hindu, House Wife, age 70 years, D.No. 10-184, పళ్ళ వెంకటరావు వీధి, అమలాపురం.
R-17: అల్లూరు సూర్యనారాయణరాజు @ సురేష్, W/o. late రఘునాధరాజు, Hindu, Inam, age 50 years, D.No. 10-184, పళ్ళ వెంకటరావు వీధి, అమలాపురం.
R-18: అల్లూరు వెంకట సత్యనారాయణరాజు @ సతీష్, S/o. late రఘునాధరాజు, Hindu, Inam, age 48 years, D.No. 10-184, పళ్ళ వెంకటరావు వీధి, అమలాపురం.

పై నంబరు అప్పీలులో A.S. 30/2018 లో R16, R17, R18 రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్ని పర్యాయములు అప్పీలు నోటీసులు పంపినను మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం పేపరు ప్రకటన ద్వారా R16, R17, R18 రెస్పాండెంట్స్ అయిన మీకు తెలియపరుచున్నాము. వాయిదా **08-11-2023వ తేదీన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా: 08-11-2023
సమయం: 10.30 ని॥లు

Sri **K.MALLAPA RAJU**
Sri **K.S.SRIRAM**
Advocates, Amalapuram